తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
గురువారం
7 మార్చి 2024
సంపుటి : 01
సంచిక :279
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

నీటి అడుగున మెట్రో సేవలు

- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

- మమతతో కలసి జెండా ఊపిని మోడీ
- దేశంలో తొలి అండర్ రివర్ మెట్రో రైలు
- మెట్రోలో ప్రయాణిస్తూ ప్రజలకు అభివాదం

తరంగాలు-కోల్‌కతా

దేశంలో తొలి అండర్ రివర్ మెట్రో రైలును ప్రధాని మోదీ బుధవారం కోల్ కతాలో ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ కింద హుగ్లీ నది దిగువన రైలు మార్గాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.120 కోట్ల ఖర్చు చేశారు. కోల్ కతా ఈస్ట్ వెస్ట్ మధ్య 16.6 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని నిర్మించారు. 10.8 కిలోమీటర్లు భూగర్గంలో ఉంది. హౌవ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఉన్న లైన్‌లో భాగంగా 520 మీటర్ల పొడవు గల అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలో ఈ దూరాన్ని మెట్రో రైలు 45 సెకన్లలో పూర్తి చేస్తుంది. ఈ సొరంగాన్ని నదీ గర్భానికి 16 మీటర్ల లోతులో, భూమి లోపలికి 32 మీటర్ల లోతులో నిర్మించారు. ఈ సొరంగం అంతర్గత వ్యాసం 5.5 మీటర్లుగా.. బాహ్య వ్యాసం 6.1 మీటర్లుగా ఉంది. హౌవ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లడానికి 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది. అండర్ వాటర్ మెట్రో రైలు నడిచే మార్గంలో మొత్తం ఆరు స్టేషన్లు ఉండగా.. అందులో మూడు భూగర్భంలోనే ఉన్నాయి. అండర్ వాటర్ మెట్రో రైలు ప్రయాణం కోల్‌కతా వాసులకు కొత్త అనుభూతిని కలిగించనుంది. కోల్‌కతాలోని మరిన్ని మెట్రో మార్గాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. హౌరా మైదాన్-ఎస్ప్లనేడ్ మెట్రో మార్గం, కవి సుభాస్-హమంత ముఖోపాధ్యాయ మెట్రో మార్గం, తరటాలా-మజెర్‌హట్ మెట్రో మార్గం, రూబీ హాల్ క్లినిక్- రాంవాడి మెట్రో మార్గం వంటి తదితర మెట్రో లైన్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు. మెట్రోలో ప్రయాణిస్తూ

-మిగతా 2 లో

కలిసికట్టుగా కరువును ఎదుర్కొందాం

తెలంగాణ ప్రభుత్వం - వ్యవసాయశాఖ
రైతు నేస్తం
రైతు వేదికలకు - వీడియో కాన్ఫరెన్సింగ్ అనుసంధానం
తేదీ : 06 మార్చి 2024, మధ్యాహ్నం 12.00 గంటలకు,
శ్రీ తుమ్మల నాగేశ్వరరావు
వ్యవసాయశాఖ మంత్రి
శ్రీ మల్లు భట్టి విక్రమార్క
ఉప ముఖ్యమంత్రి

- ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దు
- ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది
- రైతులందరూ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి
- ఆన్‌లైన్‌లో 'రైతు నేస్తం' ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్ :

కరువు వచ్చినా.. ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయని, కలిసికట్టుగా కరువును ఎదుర్కొందామని సీఎం పిలుపునిచ్చారు. ఏడాదిగా సరైన వర్షపాతం లేకపోవటంతో రిజర్వాయర్లలో నీళ్లు అడుగంటుతున్నాయని , అందుకే అన్ని ప్రాంతాల్లో

-మిగతా 2 లో

కుటుంబ పెద్దల బాధ్యత
ఇలాగే ఉంటుందా

తరంగాలు

భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలను ప్రయోగిస్తారో ఊహించలేం. ఆయన ఎక్కడి రోటిపాట అక్కడ పాడుతున్నారు. ఇప్పుడు కొత్త నినాదం ఎత్తుకున్నారు. ప్రజలంతా నా కుటుంబం అంటున్నారు. మంచిదే..మరి ప్రజల బాధలు వినాల్సిన పాలకుడిగా మోడీ ఆ పనిచేయడం లేదు. కేవలం తాను చేసిన గొప్పలను గోరంతలు కొండంతలుగా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణలో రెండ్రోజుల పర్యటనలో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపారు. కాళేశ్వరంపై కేంద్రం చర్యలు తీసుకోదు. తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించి బిఆర్‌ఎస్‌కు ప్రాణం పోసే ప్రయత్నం చేశారు. గతంలో కాళేశ్వరం బిఆర్‌ఎస్‌కు ఎటిఎం అన్న మోడీ ఏనాడూ అవినీతిపై చర్యలు తీసుకోలేదు. కేవలం 370 ఆర్టికల్, అయోధ్యను చూపి సమస్యలు పరిష్కరించానని, ఇది మోడీ గ్యారెంటీ అంటూ ఊదరగొట్టారు. ఈ రెండు కూడా ప్రజలకు కూడు పెట్టేవి కావు. మోడీ చేస్తున్న రాజకీయ విన్యాసాలు ఎక్కువ కాలం పనిచేయవని గుర్తించాలి. ప్రజలు ప్రధానంగా ధరలతో సతమతం అవుతు న్నారు. నిరుద్యోగం తాండవిస్తోంది. ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయి. జిఎస్టీతో సామాన్యుల నడ్డి విరుగు తోంది. ప్రధానిగా ప్రజల్లో ఈ సమస్యలను ఏనాడు చర్చించడం లేదు. కుటుంబం అంటున్న మోడీ ఇవన్నీ చర్చించాలి. నిత్యం భజన చేస్తున్న వందిమాగధులు ఈ

-మిగతా 2 లో

మా ప్రభుత్వం జోలికి వస్తే
అంతుచూస్తా

- పాలమూరు బిడ్డ సిఎం కావడం తట్టుకోలేకపోతున్నారు
- రాష్ట్రం కోసం మోడీతో అయినా..కెడితో అయిన కొట్లాడుతా
- మర్యాద ఇవ్వడంలో మన సంస్కృతిని నిలబెట్టా
- కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం
- కెసిఆర్‌ను గెలిపిస్తే ఏం చేయలేకపోయాడు
- బిఆర్‌ఎస్ ప్రభుత్వ చిక్కుముళ్లు విప్పుతున్నాం
- 30వేల ఉద్యోగాల భర్తీతో యువతకు భరోసా కల్పించాం
- పాలమూరు వేదికగా ఎన్నికల శంఖం పూరించిన సిఎం రేవంత్

తరంగాలు-మహబూబ్‌నగర్,

ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తమ ప్రభుత్వం జోలికొస్తే అంతు చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన 'పాలమూరు ప్రజాదీవెన' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పదవులు కాదు కార్యకర్తలే శాశ్వతమని ఎప్పుడూ నేతలకు చెబుతూ ఉంటా. సామాన్య కార్యకర్త నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించా. ప్రధాని మోదీకి వినతిపత్రం ఇస్తే కొందరు విమర్శిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని అడగాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా నాపై ఉంది. ఘర్షణ వైఖరి ప్రభుత్వాల మధ్య ఉండొద్దనే వినతిపత్రం ఇచ్చాం. అడిగిన పనులు చేయకపోతే చాకిరేవు పెడతాం. తెలంగాణ అభివృద్ధికి మోదీ

-మిగతా 2 లో

గ్రూప్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్
- ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష
- నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలుం

హైదరాబాద్,మార్చి6 : తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త వచ్చింది. నియామక పరీక్షల తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష తేదీలను బుధవారం నాడు టీఎస్ పీఎస్సీ ప్రకటించింది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలను నిర్వహిస్తామని

-మిగతా 3 లో



ఆళ్లగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఆగివున్న లారీని ఢీకొన్న కారు
- ప్రమాదంలో నవదంపతులతో పాటు తల్లిదండ్రులు మృతి
- మొత్తం ఐదురుగు మృతి చెందినట్లు పోలీసుల వెల్లడి
- మృతులంతా హైదరాబాద్ అల్వాల్ వాసులుగా గుర్తింపు

నంద్యాల/హైదరాబాద్,మార్చి6: ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. కారులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఓ ఫ్యామిలీ తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరించింది. ఆళ్లగడ్డ మండలానికి చేరుకునే సరికి మరి డ్రైవర్‌ను నిద్ర మత్తు ఆవహించిందో

-మిగతా 3 లో

పురుషులతో సమానంగా
పోటీపడుతున్న మహిళలు

-మాతృస్వామ్య వ్యవస్థలో తల్లికి అపూర్వ గౌరవం
-బిట్స్ మహిళా దినోత్సవంలో గవర్నర్ తమిళసై

తరంగాలు-హైదరాబాద్,

ఈ రోజుల్లో పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతున్నారని తెలంగాణ గవర్నర్ తమిళసై అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్ లో రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, మహిళా

-మిగతా 2 లో

స్పటిక శివలింగం వితరణ

-పద్మాక్షి దేవాలయ ప్రధానార్చకులు శంకర్ శర్మ కి అందజేసిన...

-శ్రీ భువనేశ్వరి చారిటబుల్ ట్రస్టు వ్యవస్తాపక చేర్మేన్ డాక్టర్ మోత్కూరి రాము దంపతులు...

2024/3/5 18:54

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:చారిత్రక పద్మాక్షి దేవాలయం కాకతీయుల ఇలవేల్పు అయినటువంటి ఆ పద్మాక్షి అమ్మకి శ్రీ భువనేశ్వరి చారిటబుల్ ట్రస్టు వ్యవస్తాపక

-మిగతా 2 లో

తొలిదశలో స్థలం
ఉన్నవారికే ఆర్థిక సాయం

-భద్రాచలంలో 11న సిఎం చేతుల మీదుగా ఇళ్ల పథకం
-మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,

ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం

-మిగతా 2 లో

నీటి అడుగున మెట్రో సేవలు

(మొదటి తరువాయి)

మరో మెట్రోలోని ప్రయాణికులకు అభివాదం చేశారు ప్రధాని మోదీ. మోదీతో పాటు పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్, ప్రతిపక్ష నేత సువేందు అధికారి, పలువురు మెట్రో అధికారులు రైల్‌లో ఉన్నారు. మార్చి 7 నుంచి ఈ సర్వీస్‌లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కోల్‌కత్తాలో ఓ కీలక ప్రాజెక్ట్‌ని గతేడాదే ప్రారంభించారు ప్రధాని మోదీ. గతేడాది ఏప్రిల్‌లో అండర్ వాటర్ టన్నెల్‌లో ట్రైన్ సర్వీస్‌లను ప్రారంభించారు. ఇది కూడా భారత్‌లో తొలిసారి. ఇవి ప్రధాని మోదీ కోల్‌కత్తా ప్రజలకు ఇచ్చిన కానుకలు అంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి కలగా ఉండిపోయిన ఈ ప్రాజెక్ట్‌ని సాకారం చేసుకున్నామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ రూ.15,400 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేశారు. గత ఐదు రోజుల్లో రెండోసారి ప్రధాని మోదీ కోల్ కతా వచ్చారు. రూ.15,400 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ఉత్తర 24 పరగణ జిల్లాలో గల బరాసత్ వద్ద బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. బరాసత్, సందేశ్ ఖాళి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఉంటుంది. టీఎంసీ నేత షేక్ షాజహాన్ ఇష్యూకి సంబంధించి బెంగాల్‌లో రగడ నెలకొంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ బరాసత్‌లో ప్రసంగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

కుటుంబ పెద్దల బాధ్యత

ఇలాగే ఉంటుందా

(మొదటి తరువాయి)

సమస్యలను అధినేత దృష్టికి తీసుకుని వెళ్లడం లేదు. అప్రజాస్వామిక చర్యలపై కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా పట్టించుకోవడం లేదు. చండీగఢ్‌లో జరిగిన మేయర్ ఎన్నిక తీరును సుప్రీం తప్పుపట్టింది. దీనికి సమాధానం లేదు. లోక్‌సభ ఎన్నికల సమయంలో బిహార్, జార్ఖండ్‌లో ఈడీ స్వైరవిహారం చేస్తున్నాయి. జెఎంఎం కనుక ఎన్డీఏలో ఉండి ఉంటే ఇప్పుడు ఈడీ దాడులనుంచి సోరేన్‌కు బాధలు ఉండేవి కావు. అందుకే ఇవన్నీ పక్కన పెట్టి తను ఓ అవతార పురుషుడినని చెప్పుకోవడం.. చెప్పించుకోవడం ద్వారా మరోమారు ఎన్నిక కావాలని మోడీ చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే విపక్షాల్లో అనైక్యత లేదు. వారిలో నిబద్దత లేదు. స్వార్థ రాజకీయాల్లో అవి కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రజల సమస్యలను బలంగా వినిపించే గళం లేకుండా పోయింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు విపక్షాలు సర్వశక్తులు ఒడ్డుతున్నా లాభం లేదని తెలుస్తోంది. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే తమ మనుగడ ఏమవుతుందో అని కొన్ని రాజకీయ పార్టీలు భయపడడం, మరి కొన్ని రాజకీయ పార్టీలు ఈ భయంతోనే మోదీ అండదండలకు ప్రయత్నించడం జరుగుతోంది. ఎపిలో జగన్, టిడిపి కూటమి ఇదే కోరుకుంటోంది. మోడీ ప్రాపకం ఉంటే చాలని మోకరిల్లే పరిస్థితికి వచ్చాయి. నిజంగానే మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే అసలు ప్రతిపక్షమే ఉండకపోవచ్చు. కాని ఈ భయం ప్రజల్లో ఏర్పడడం లేదు. కాంగ్రెస్ తదితర పక్షాల తీరు కారణంగానే మోడీ బలోపేతం అవుతున్నారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సాధించలేకపోతోందని వివేచన చేయడం లేదు. జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చుకోవడం మాత్రమే కాదు, ఈ ప్రత్యామ్నాయాన్ని నీరుకార్చేందుకు చేసే ప్రయత్నాలను వమ్ము చేసే నాయకత్వం కూడా దేశానికి అవసరం. ఈ లోటు స్పష్టంగా కనపడుతోంది. కేవలం రాహుల్‌ను ముందు పెట్టడం ద్వారా ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగడంలో కాంగ్రెస్ తదితర పక్షాలు పూర్తిగా విఫలం అవుతున్నాయి. వారికి ఏది సమస్యనేది తెలియడం లేదు. ఈ క్రమంలోనే రెండ్రోజుల తెలంగాణ పర్యటనలో మోడీ కేవలం తన వాక్చాతుర్యంతో స్థానిక బిజెపి నేతలు ఇచ్చిన సమాచారంతో మాట్లాడారని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ కొత్త ఏటీఎంలా మారిందని ప్రధాని మోదీ చేసిన ఆరోపణలో రాజకీయం తప్ప నిజాలు లేవనే చెప్పాలి. రాష్ట్రంలో డబ్బు దోచుకొనే పనిలో ఆ పార్టీ బిజీ అయ్యిందని విమర్శించడం ద్వారా తనస్థాయిని ప్రధాని మోదీ తక్కువ చేసుకున్నారు. ఎందుకంటే రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్‌ఎస్‌ను ఏమీ చేయలేని అసమర్థ ప్రధానిగా మోడీ పేరు సంపాదించుకున్నారు. ఇది తెలంగాణ పల్లెల్లో ఎక్కడికి వెళ్లినా ప్రజలే చెబుతారు. బిఆర్‌ఎస్‌తో మోడీ కుమ్మక్కయ్యారని చెబుతారు. అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలపై మోదీ పాలనలో సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్‌స్ట్రైక్స్ ఉంటాయని హెచ్చరించడం ద్వారా బెదిరింపు రాజకీయాలకు పాల్పడ్డారనే చెప్పాలి. తెలంగాణతో పాటు దేశంలోని ప్రజలంతా మూడోసారి బీజేపీకి పట్టం కట్టాలని, 400 ఎంపీ సీట్లు గెలిపించాలని కోరారు. అలా చేయాలంటే ప్రజలు ఏం కోరుకుంటున్నారో మోడీ గుర్తించాలి. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్టీలపై మోదీ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అవినీతిని బట్టబయలు చేస్తుండటం తో ఆ పార్టీ తనపై విమర్శలు చేస్తున్నదని వెల్లడించారు. అవినీతి విషయంలో ఎన్ని చర్యలు తసీఉకున్నా ఎవరికీ అభ్యంతరం లేదు. అంత ఖచ్చితంగా ఉండివుంటే కెసిఆర్, జగన్‌ల అవినీతిపై ఎందుకు ఉపేక్షిస్తున్నారో బహిరంగ ప్రకటన చేయాలి. తనకు కుటుంబం లేదంటూనే ఇండియా కూటమి తనపై అనైతిక యుద్ధానికి దిగుతున్నదని చెప్పారు.

స్పటిక శివలింగం వితరణ

(మొదటి తరువాయి)

చేర్మేన్ డాక్టర్ మోత్కూరి రాము దంపతులు నేపాల్ స్పటికలింగాన్ని ట్రస్టు పక్షాన పద్మాక్షి దేవాలయ ప్రధానార్చకులు శంకర్ శర్మ కి అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధానకార్యదర్శి కంచనకుంట్ల పద్మజ ,రమేష్ కృష్ణవేణి దంపతులు , విజయ,స్వరూప,శ్రీలత ,వినోధ, డి.రజిత,యు.రజిత పాల్గొన్నారు.

తొలిదశలో స్థలం ఉన్నవారికే ఆర్థిక సాయం

(మొదటి తరువాయి)

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు. బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

మా ప్రభుత్వం

జోలికి వస్తే అంతుచూస్తా

(మొదటి తరువాయి)

సహకరించకపోతే అన్ని రాష్ట్రాలు తిరిగి మరీ కేంద్రంపై పోరాటం చేస్తా. కేటీఆర్, హరీశ్‌రావును చూస్తే.. భారాస 'బిల్లా రంగా సమితి' అనిపిస్తుంది. పాలమూరు ప్రజలు ఇచ్చిన అండతో దేశంలోని మోదీ, రాష్ట్రంలోని కేడీతోనైనా కొట్లాడతా. పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. వంశీచందర్‌రెడ్డిని ఎంపీగా, జీవన్‌రెడ్డిని పాలమూరు శాసనమండలి అభ్యర్థిగా గెలిపించండి. కృష్ణా జలాలు రాయలసీమకు తరలించుకు పోతుంటే కేసీఆర్ ఏం చేశారు? త్వరలోనే పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఈనెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించబోతున్నాం. తొలి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తాం. 11 వేలకు పైగా ఖాళీలతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. కేసీఆర్ వేసిన చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతూ నిరుద్యోగులకు న్యాయం చేస్తున్నాం. 3 నెలలుగా విశ్రాంతి లేకుండా సచివాలయానికి వెళ్తూ ప్రజా సమస్యలపై చర్చిస్తున్నాం అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా, మోదీ ప్రధానిగా పదేళ్లు ఉండొచ్చు.. కానీ, ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల ప్రభుత్వం వస్తే ఆరు నెలలు కూడా ఉండనీయరట. ఇదెక్కడి న్యాయం? ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొడతామనడం.. దేశానికి మంచిదా? విజ్ఞులు, మేధావులు ఆలోచన చేయాలని సిఎం అన్నారు. దుర్మార్గమైన రాజకీయాలకు పాతరేయాలి. పాలమూరు పేద బిడ్డ ఈ రాష్ట్రాన్ని పాలించకూడదా? ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదు.. మా జోలికొస్తే అంతు చూస్తాం. నల్లమల నుంచి తొక్కుకుంటూ వచ్చి కేసీఆర్‌ను రోడ్డుకు ఈడ్చా. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలి.. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి' అని సీఎం అన్నారు. ఇకపోతే రాష్ట్ర ప్రయోజనాల కోసం మోదీతో అయినా.. కేడీతో అయినా కొట్లాడుతానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధిపై మాత్రమే ప్రధానితో మాట్లాడానని అన్నారు. సీఎంగా నా బాధ్యత నిర్వర్తించాను. మర్యాద ఇవ్వడంలో మన సంస్కృతిని నిలబెట్టానని స్పష్టం చేశారు. దీనిని కూడా కొందరు రాజకీయ పబ్బం కోసం వాడుకుంటున్నారని

మండిపడ్డారు. నిధులు ఇవ్వకపోతే బీజేపీని చాకిరేవు పెట్టి ఉతికి ఆరేస్తా. కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం జరుగుతుంది. మోదీతో అయినా కేడీతో అయినా కొట్లాడుతాను. ప్రధాని హోదాలో పాలమూరుకు మోదీ ఏం ఇచ్చాడు?' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. '2009లో మనం కేసీఆర్‌ను గెలిపించి లోక్‌సభకు పంపాం. కెసిఆర్ పాలనలో పాలమూరుకు ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? పాలమూరును దేశంలో ఆదర్శ జిల్లాగా ఆభివృద్ధి చేస్తా. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండి. పాలమూరు పిల్లగాడు సీఎం అయ్యాడని కేసీఆర్‌లో అక్కసు ఉంది. ఇంట్లో పడితే కేసీఆర్ రెస్ట్ తీసుకోకుండా.. కాంగ్రెస్ పార్టీని తిడుతున్నాడు. కేసీఆర్ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతున్నాం. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని పడగొడతానంటావా? పాలమూరు బిడ్డలు చదువుకోలేదా? పాలమూరు బిడ్డలు అగ్గి కణికలై పోరాడుతారు' అంటూ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెగా డీఎస్సీతో టీచర్ల నియామకానికి తెరలేపామన్నారు. అలాగే ప్రతి నెలా ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు వేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. కాంగ్రెస్ పాలనపై రాష్ట్రమంతా చర్చ జరుగుతోంది. కార్యకర్తలే మనకు ముఖ్యం. కార్యకర్తల వల్లే మనం అధికారంలో ఉన్నాం. కాంగ్రెస్ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. 2006లో ప్రజల అండతో జడ్పీటిసి అయ్యాను 2009, 2014లో కొడంగల్ ఎమ్మెల్యే అయ్యాను 2018లో మల్కాజిగిరిలో లోక్‌సభ సభ్యుడిని అయ్యాను. నాటి కష్టంతోనే నేను పీసీసీ చీఫ్ అయ్యానని అన్నారు. పాలమూరు బిడ్డలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావేంటే రాష్ట్రంలో మరో 20 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో మాట్లాడిన ఆయన.. తెలంగాణలో ప్రజా పాలన ఉందన్నారు. ఏ ఊరుకెళ్లినా ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. అప్పులకు మిత్తికట్టుకుంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. దేశంఈ స్థితిలో ఉండటానికి కారణం సోనియాగాంధీనే అన్నారు. కేసీఆర్ కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పొత్తు పెట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ఉద్దండపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పారు.కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు . ఓట్లడిగే హక్కు బీఆర్ఎస్ నాయకులు కోల్పోయారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 20 శాతం కూడా పూర్తి కాలేదన్నారు. కేసీఆర్ పాలనలో అవినీతి ఆకాశానికి, ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలో ఉద్యోగాలు, చదువులు గాలికిపోయాయని విమర్శించారు. కృష్ణాజలాలపై రాష్ట్రానికి హక్కులు ఇవ్వకుండా కేంద్రం తగవులు పెడుతోందన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ఇవ్వని బీజేపీకి ఓట్లడిగే నైతిక హక్కు లేదన్నారు.

కలిసికట్టుగా కరువును ఎదుర్కొందాం

(మొదటి తరువాయి)

నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. రిజర్వాయర్ల నుంచి నీళ్లను విడుదల చేయాలని కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్నగర్ ప్రాంతంలోని రైతులు, నాయకులు డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. రైతులందరూ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎండాకాలంలో తాగునీటి కష్టాలు రాకుండా చూడాల్సిన అవసరముందని, అందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బుధవారం ఉదయం తన నివాసం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ సెక్రెటరీ, కమిషనర్ రఘునందనరావు, డైరెక్టర్ గోపి, రైతు సంఘాల ప్రతినిదులు సుంకెట అన్వేష్ రెడ్డి, నల్లమాల వెంకటేశ్వరరావు, వై వెంకటేశ్వరరావు సచివాలయం నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పలువురు రైతులు కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. తాము పండిస్తున్న పంటల ద్వారా లాభాలు సాధిస్తున్న తీరును వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదిక లకు వీడియో కాన్ఫరెన్స్ అను సంధానం చేసి నేరుగా రైతుల సమస్యల ను పరిష్కరించేందుకు ప్రభుత్వం వినూత్నంగా ఈ కార్యక్రమం చేపట్టింది. తొలి విడతగా ప్రయోగాత్మకంగా 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను నెలకొల్పింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రూ.97 కోట్లతో ఈ కార్యక్రమం చేపట్టింది. దీంతో రాష్ట్ర అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులు నేరుగా గ్రామాల్లో, పంట పొలాల్లో ఉండే

రైతులతో ముఖాముఖి మాట్లాడి వాళ్ల సమస్యలను తెలుసుకుంటుంది. పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలతో పాటు అధునాతన మెలకువలను ఎప్పటికప్పుడు వారికి అందిస్తుంది. ఆదర్శ రైతుల తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేందుకు వీలు కల్పిస్తుంది. వీడియో కాన్ఫరెన్స్ లో చేపట్టిన ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రతి సీజన్లో రైతులు ఎదుర్కనే సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఎప్పటికప్పుడు వాళ్లకు సలహాలు సూచనలిచ్చేందుకు రైతు నేస్తం ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. నేరుగా రైతులు వ్యవసాయ నిపుణులతో మాట్లాడేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వెళ్లాలని, అందులో భాగంగానే రైతుల సమస్యలను తెలుసుకోవాలనే ఆలోచనతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రైతులతో కలిసి మెలిసి భవిష్యత్ కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. విత్తనాలు, ఎరువులు, ఏ పంట వేయాలనేది మొదలు పండించిన పంట ఉత్పత్తులను అమ్ముకునేంత వరకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కాకుండా లాభసాటి ధర రావాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యాచరణ చేస్తోందన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతులకు విత్తనాలు అందుబాటులోకి తీసుకురావటం, ఐకేపీ సెంటర్లు, మార్కెట్ యార్డుల ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోలు కార్యక్రమాలన్నీ చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 26 రకాల పంటలు పండటానికి అనుకూలమైన భూములు, వాతావరణం ఉందని, కేవలం వరి లేదా పత్తి మిర్చీ పంటలకే పరిమితం కావద్దని రైతులకు సీఎం సూచించారు. ఇతర పంటలు సాగు చేయాలని, పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. తక్కువ నీళ్లతో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి, ఎక్కువ లాభాలు వచ్చేలా పంటలను ప్రణాళిక చేసుకోవాలని చెప్పారు. వ్యవసాయ శాఖ చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని, దీంతో తమ సమస్యలను సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావచ్చని అన్నారు. ప్రస్తుతం 110 సెంటర్లలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో అన్ని గ్రామాలకు విస్తరిస్తామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన సూచనలతో ప్రభుత్వం ఇటీవలే పంటల భీమా పథకాన్ని అమల్లోకి తెచ్చిందని గుర్తు చేశారు. రైతులు ఏదైనా ఆపదతో చనిపోతే ఆ కుటుంబాన్ని రైతు బీమా పథకం ఆదుకుంటుందని అన్నారు. రైతులు ధీమాగా బతికేందుకు వీలుగా పంటల బీమా పని చేస్తుందని చెప్పారు. పంట పెట్టుబడి పెట్టినప్పటి నుంచి కరువు వచ్చినా, వరద వచ్చినా నష్టపరిహారం అందుతుందని, రైతులు పెట్టిన పెట్టుబడి వారికి తిరిగి వస్తుందని అన్నారు. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉండదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతులు ధైర్యం కోల్పోవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం అన్నారు.

పురుషులతో సమానంగా పోటీపడుతున్న మహిళలు

(మొదటి తరువాయి)

అధికారులు, పోలీసు విభాగాలకు చెందిన ఇతర సిబ్బంది సదస్సుకు హాజరై కుటుంబం సమాజంలో మహిళల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర రాజన్ మాట్లాడుతూ.. భారతదేశం శతాబ్దాల తరబడి అనుసరించిన మాతృస్వామ్య వ్యవస్థను గుర్తు చేస్తూ దానిని కొనియాడారు. ఒక మహిళగా జన్మించడం చాలా అదృష్టమని అభిప్రాయపడ్డారు. ఒక పురుషుని జీవితంలో తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలుగా స్త్రీలు బహుళ పాత్రలు పోషిస్తారు కాబట్టి పురుషులు వారి జీవితంలో మహిళలు లేకుండా మనుగడ సాగించలేరని అన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, ఏదైనా సాధించగలరని అన్నారు. తన విద్య మరియు వృత్తిపరమైన ఎదుగుదలలో, ప్రజా సేవా రంగంలో ప్రవేశించి గవర్నర్ పదవి వరకూ చేరుకోవడంలో పడిన కృషిని పేర్కొన్నారు. తన కుటుంబం నుండి తనకు లభించిన సహకారాన్ని ఆమె వివరించారు. వారి జీవితంలో ఎదుర్కొన్న రంగు, ఎత్తు వంటి రకరకాల వివక్షలను, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమించిన తీరును వివరించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలు డాక్టరు, న్యాయవాదులుగా, ఉపాధ్యాయులుగా మాత్రమే కాక పోలీసు అధికారులుగా కూడా సమర్థవంతంగా పని చేయగలరని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు మహిళా పోలీసు అధికారులు అనేక రకాల విధులను నిర్వహించగలరని గవర్నర్ పేర్కొన్నారు. మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని సూచించారు. మహిళలు తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా తమ గళాన్ని వినిపించిన వక్తలందరినీ అభినందించారు. మహిళా అధికారులు , సిబ్బంది పురుషుల కంటే తక్కువ కాదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలు, గురువు అని, తల్లి ద్వారానే ప్రతీ ఒక్కరూ ప్రపంచానికి పరిచయం అవుతారు అని, సమాజాన్ని అర్థం చేసుకుంటా రని పేర్కొన్నారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ కాబట్టి ఏదైనా సాధించగలరని అభిప్రాయ పడ్డారు

ఎడిటర్: రత్నం నాగరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

మహాశివరాత్రికి సర్వం సిద్ధం

ముస్తాబైన శివాలయాలు

-భక్తులకు లోటుపాట్లు ఏర్పడకుండా సర్వం సిద్ధం

తరంగాలు / కామారెడ్డి. :
శివరాత్రికి సర్వం సిద్ధం చేశారని ఆలయ చైర్మన్ లచ్చిరెడ్డి పత్రికాముఖంగా బుధవారం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామ శివారులో దట్టమైన అడవిలో వెలసిన పవిత్ర పుణ్య క్షేత్రం శ్రీ స్వయం భూ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం లో పరమేశ్వరుడే ఆత్మ శివలింగం ఉద్భవించిందని భక్తుల నమ్మకం మహా శివరాత్రి పండుగను జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో నిర్వహిస్తారని అన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేటి నుండి మూడు రోజుల వరకు ఉత్సవాలు స్వయం భూ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి రోజున శివపార్వతుల కళ్యాణ మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని వసతులతో పాటు సర్వం సిద్ధం చేశామని చెప్పారు. ప్రతి ఏటా మాదిరిగానే మహాశివరాత్రి పండుగకు ప్రత్యేకత కలిగి ఉండటంతో పాటు వీర శైవ పండితులతో భగవంతుడికి వేదమంత్రోత్సవాలతో ఉత్సవాలను జరుపుకుంటామని అన్నారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా దైవ దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తనున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని మద్దికుంట దేవస్థానం వద్ద జాతర ఉత్సవాలకు అధికారులు సకల సదుపాయాలు కల్పించడంలో ఆలయ సిబ్బంది నిమగ్నమయ్యారని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వివిధ మార్గాల గుండా వస్తుంటారన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రం లో ఉన్న బస్టాండ్ నుంచి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడపబడునని తెలిపారు. శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన దృష్ట్యా దాదాపు మూడు లక్షల వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందుకు తగినట్లు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. స్వయం భూ బుగ్గ రామలింగే శ్వర స్వామి ఆలయం అనేది అత్యంత అద్భుతం అని అన్నారు. ఇక్కడ స్నానాలు ఆచరించిన వారికి పాపాలు తొలగిపోయి పుణ్యాలు దరి చేరుతాయని అన్నారు. స్వయం భూ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు అదృష్టంగా భావిస్తారని అన్నారు. భక్తులు, చిన్నా రులకు స్వామివారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేస్తామని అన్నారు. నిత్య అన్నదాననికి సహకరించిన భక్తులకు మద్దికుంట స్వయం భూ బుగ్గ రామలింగేశ్వర స్వామి కృప కటాక్షం కలుగుతుంద న్నారు. భక్తులకు విశ్రాంతి గదులను ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలు ఉండేందుకు భక్తులకు సేవలను అందుబాటులో ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా ఉండేందుకు వాహనాల పార్కింగ్ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని చెప్పారు. పార్కింగ్ నుండి భక్తులకు సౌకర్యం కోసం ఉచిత ఆటోల ప్రయాణం సేవలను ఏర్పాటు చేశామని అన్నారు. చంటి పిల్లల తల్లులకు వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక దర్శనం క్యూలైన్ లను ఏర్పాటు చేశామన్నారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించామన్నారు. ఎండలో సేదతీరేందుకు భక్తులకు అక్కడక్కడ షామి యానాలు ఏర్పాటు చేశారని చెప్పారు. స్వచ్ఛంద సంస్థలతో మంచి నీటీ వసతి కల్పించమన్నారు. అడుగడుగున పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశామన్నారు ఆలయం చుట్టూ సీసీ కెమెరా నిఘ నిరంతరం ఉంటుందన్నారు. వైద్య ఆరోగ్య శిబిరాలు అందుబాటులో ఉంచామని అన్నారు. మజ్జిగ, అంబలి కేంద్రాలను దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు . అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ప్రభు స్వామి మాట్లాడుతూ, మూడు రోజుల పాటు మహా శివరాత్రి జాతర ఉత్సవాలు దీపారాధనతో ఆరంభమై గణపతి పూజ అఖండ దీపారాధన పుణ్యవచనం వర్ణ పూజ అంకురార్పణ ధ్వజారోహణ శతవ మానాలి బిల్వ పత్రి పూజ పల్లకి సేవ గ్రామంలో ఊరేగింపు మంగళ గౌరీ మాతాజీ కి కుంకుమ పూజ ఒడిబియ్యం తదితర పూజలు, 9-03-2024 వరోజు ఉదయం శనివారం అగ్ని గుండాలు బగబగ కాలె నిప్పులపై భక్తులు నడుచుకుంటూ వెళ్తారు. అనంతరం పరిసమాప్తి కార్యక్రమాలు జరుగుతాయ న్నారు.



వరంగల్ పార్లమెంటు స్థానానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి

-న్యాయవాది కొత్త రవి ఎం సి జె ఎల్ ఎల్ ఎం

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
న్యాయవాది కొత్త రవి విద్యార్థి దశ నుండి బిజెపి పార్టీలో అనేక కార్యక్రమములలో చురుకుగా పాల్గొని తన వంతు కృషి చేస్తూ 1989 సం. నుండి క్రియాశీల కార్యకర్తగా పార్టీ పిలుపు మేరకు ఉద్యమాలలో, ధర్నాలలో పార్టీ అభివృద్ధికై పాటుపడినాడు. న్యాయవాది జాక్ తరుపున తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని కీలక పాత్ర షోషించినాడు. 2005సం.లో స్థానిక కార్పోరేషన్ ఎన్నికలలో 32వ డివిజన్ నుండి 2016లో 34వ డివిజన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటి చేయడమైనది .కొత్త రవి అంటే... సేవాగుణానికి మారుపేరు. ఆయనది చిన్నప్పటి నుంచే సాయం చేసే గుణం. అంతేకాకుండా శత్రువునైనా నవ్వుతూ పలకరించే తత్వం. ఆయన మంచితనమే ఆయనకు అండగా నిలుస్తూ వస్తోంది. కొత్త రవి కి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నాయకులతో సాన్నిత్యం ఉంది. వారిందరితో కలిసి మెలిసి నడుస్తున్నాడు.ఎన్నికల ప్రచారంలోనూ తన శక్తిమేరకు బిజెపి కోసం పని చేశారు. న్యాయవాదుల తరపున తనకు టికెట్ కేటాయిస్తే అందరితో కలిసి నడుస్తూ బడుగు బలహీన వర్గాలకు సేవ చేస్తానని తను బిజెపి పార్టీ తరఫున గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.కావున వరంగల్ పార్లమెంట్ స్థానానికి పార్టీ తరుపున తమరి ఆదేశానుసారము పోటి చేయుటకు సిద్ధముగా వున్నాను అని చెప్పారు.

మామునూరు ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన తిరుపతి

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
మామూనూర్ డివిజన్ నూతన ఏసిపి గా బి.తిరుపతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మార్యాదపూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలను అందజేశారు.

గ్రూప్ పరీక్షల షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

గ్రూప్ 1 ప్రిలిమ్స్ జూన్ 9న నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 న ప్రారంభం కానున్నాయి.తెలంగాణ వచ్చి పదేళ్లు అవుతున్నా, ఒక్కసారి కూడా గ్రూప్-1 పోస్టులు భర్తీ కాలేదు. గత నోటిఫికేషన్ రద్దు చేసి, మొత్తం 563 పోస్టుల భర్తీకీ కమిషన్ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రూప్-1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గత నోటిఫికేషన్ సమయంలో దరఖాస్తు చేసుకున్నవారు తాజా నోటిఫికేషన్ కు ఎలాంటి ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరంలేదు. సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14న సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు. గరిష్ఠవయోపరిమితి 44 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాలకు పెంచారు. 83 'గ్రూప్-2' పోస్టుల భర్తీకి గతంలోనే నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే పరీక్షా తేదీలను వాయిదా వేస్తూ వచ్చింది గత ప్రభుత్వం. చివరగా నవంబర్ నెలలో గ్రూప్ 2 ఎగ్జామ్ రీషెడ్యూల్ చేయగా.. ఎన్నికల షెడ్యూల్ కారణంగా ఈ ఏడాది జనవరిలో నిర్వహించడానికి రీషెడ్యూల్ చేసింది గత బోర్డ్. అంతలోనే ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పీఎస్సీ కమిషన్ చైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిన నియమించింది. ఈ క్రమంలో ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నట్లు తాజాగా ప్రకటించారు. మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్టిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. తెలంగాణలో 'గ్రూప్-3' ఉద్యోగాల భర్తీకి టీఎస్ పీఎస్సీ 2022 డిసెంబరు 30న నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 1363 ఖాళీలను భర్తీ చేయనున్నారు. పలు విభాగాల్లో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అకౌంటెంట్, ఆడిటర్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్ ఆడిటర్, అకౌంటెంట్ పోస్టులను టీఎస్ పీఎస్సీ భర్తీ చేయనుంది. గ్రూప్-3 పరీక్షలను నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహిస్తామని ప్రకటించారు. తెలంగాణ నిరుద్యోగులకు బిగ్ అలర్ట్. టీఎస్‌పీఎస్సీ(÷ూఖాఅ) కీలక ప్రకటన విడుదల చేసింది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల షెడ్యూల్‌ను(ఇలీజీప ÷ూఇఠ।టబ్గీ÷) ఖరారు చేసింది టీఎస్‌పీఎస్సీ. ఇందుకు సంబంధించి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటికే పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ తాజాగా ఎగ్జామ్ షెడ్యూల్‌ను ప్రకటించింది.

ఆపన్న హస్తం అందించేత

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:
క్లాస్ మేట్ కుటుంబానికి 20 వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేత లింగాపురం లో ఇటీవల నర్సంపేట మండలం చిన్న గురిజాల గ్రామానికి చెందిన వెంగల్దాస్ కోటిశ్వర్ (42) అనారోగ్యంతో మరణించగా బుధవారం 1997-98 : 1 బ్యాచ్ ఆధ్వర్యంలో.. 20 వేల రూపాయల నగదు, 50 కిలోల బియ్యం ఆ కుటుంబానికి అందజేసి ఆపన్న హస్తం అందించారు. 38 మంది క్లాస్ మేట్స్ మిత్రులు కోటిశ్వర్ భార్య కవిత, కుమార్తె అక్షయకు తోడ్పాటును అందించారు. 20 వేల రూపాయలను అక్షయ పెళ్ళి నిమిత్తం వారు ఫోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో డాక్టర్ మోతె నవత, కొంపెల్లి లలిత, పాక సంగీత, పోశాల రజిత, చంద వసంత, బండారి ధనలక్ష్మి, అల్లి శ్రీను, బొమ్మగాని యాకయ్య తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో గొలనకొండ వేణు, పోతు రాంబాబు, కొత్త శ్రీను, మొగులోజు రాజు, వెంగల్దాసు రాజేందర్, ముత్యాల సతీష్, మర్రి రాంబాబు, పాషా, సర్వేశం, దౌడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు

ఆళ్లగడ్డ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి తరువాయి)

లేదంటే అతి వేగం కారణంగానో ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఇక మృతులంతా హైదరాబాద్‌లోని ఆల్వాల్‌లోని వెస్ట్ వెంకటాపురానికి చెందిన రవికుమార్, లక్ష్మి, సాయికిరణ్, ఉదయ్ కిరణ్, కావ్య శ్రీగా గుర్తించారు. వీరిలో బాలకిరణ్, కావ్యలకు ఫిబ్రవరి 29న తెనాలిలోపెళ్ళైంది. ఈ నెల 3న షామీర్‌పేటలో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. లక్ష్మి, రవికుమార్ వచ్చేసి.. బాలకిరణ్ తల్లిదండ్రులు. రిసెప్షన్ వేడుకలు ముగిసిన వెంటనే స్విఫ్ట్ కారులో తిరుమల దైవదర్శనానికి వెళ్లినట్టుగా తెలుస్తోంది. తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. వీరంతా తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి నిద్రమత్తు కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిస్తున్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంపతులతో పాటు మరో ముగ్గురు చెందారు. సికింద్రాబాద్లోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతానికి చెందిన మంత్రి రవీందర్ తన కుటుంబంతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. కారులో రవీందర్ తోపాటు అతడి భార్య లక్ష్మీ, కుమారుడు బాల కిరణ్, కోడలు కావ్య, మరో కుమారుడు ఉదయ్ కిరణ్ ఉన్నారు. వీరిలోనే ఒకరు కార్ డ్రైవ్ చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. తెల్లవారుజాము కావడంతో నిద్ర మత్తులోకి జారుకోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. గత నెల 29న బాలకిరణకు కావ్య తో గుంటూరు జిల్లా తెనాలిలో వివాహం జరిపించారు. ఈ నెల మూడో తేదీన శామీర్పేటలో ఘనంగా రిసెప్షన్ కూడా పూర్తి చేశారు. నాలుగో తేదీన నూతన దంపతులతో కలిసి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వెళ్లారు. తిరిగి ప్రయాణం అవుతున్న క్రమంలోనే ఈ ప్రమాదం సంభవించింది. కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదంలో మృతి చెందడంతో వీరు వివరాలను తెలుసుకోవడానికి పోలీసులకు కొంత సమయం పట్టింది. వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు, ఐడి కార్డు వివరాలను బట్టి వీరిని పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నిండు నూరేళ్లు కలిసి మెలగాల్సిన నూతన జంట.. పెళ్లి జరిగిన పది రోజులు కూడా కలిసి జీవించలేకపోయారంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బుధవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయంత్రం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలతో పాటు వారు నిర్వహిస్తున్న వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు,స్టేషన్ పరిధిలోని కేడీలు, డిసిలు,రౌడీ షీటర్ల కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ముఖ్యంగా పోలీస్ స్టేషన్ లో ప్రస్తుతం పెండింగ్ కేసులతో పాటు,నేరాలు,శాంతి భద్రత నియంత్రణ కోసం ముందుస్తుగా తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ సంబందిత స్టేషన్ సబ్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శాఖపరమైన సమస్యల గురించి సిబ్బందిని పోలీస్ బాస్ అడిగి తెలుసుకున్నారు.పోలీస్ కమిషనర్ వెంట ట్రైనీ ఐ. పి. ఎస్ శుభం నాగ్, వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, మల్లయ్య వున్నారు.

ప్రతి గ్యారంటీ పథకాన్ని అమలు చేస్తాం

- మంత్రి దనసరి అనసూయ సీతక్క...



తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి:
గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు జీరో బిల్ అందించిన మంత్రి. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ, అభయహస్తం గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని, మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును ప్రభుత్వం ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి కాలనీ లో గృహ జ్యోతి కార్యక్రమం క్రింద జీరో బిల్లులు లబ్ధిదారులకు పంపిణీ అందించారు. సఫాయి నగర్ లో నివాసం ఉంటున్న జన్ను స్వరూప సర్వీస్ కనెక్షన్ నెం: 10701-03583 వినియోగించిన యూనిట్లు: 128, మొత్తం: రూ 608 రూపాయలు, కొమ్మరైజ్ సర్వీస్ కనెక్షన్ నెం: 10701-02038 వినియోగించిన యూనిట్లు: 60 మొత్తం: రూ 233 రూపాయలు గృహ జ్యోతి సబ్సిడీ క్రింద కరెంట్ బిల్ ప్రభుత్వం చెల్లించి జీరో బిల్లులను వారికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మరో రెండు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 200 యూనిట్ల వరకు గృహ వినియోగానికి ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలును ప్రారంభించామని అన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం ద్వారా వేల మందికి లబ్ధి చేకూరిందని అన్నారు. గత ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానం వల్ల మన ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిందని, దానిని సరిచేస్తూ ఒక్కో పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ ఈ మల్చూర్, డి ఈ నాగేశ్వర రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ : గర్జం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

జోరుగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

-వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి.

-కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా.



తరంగాలు /నడికూడ:

హనుమకొండ జిల్లా నడికుడ మండలానికి చెందిన బీఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు సుమారు 500 మంది పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు బుధవారం నడికూడ మండల కేంద్రంలోని మారుతి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీ పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య మాజీ ఎమ్మెల్యే మొల్గూరి బిక్షపతి తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను, ఇబ్బందులను ఎదుర్కొన్నారని గత అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం ఎంతో కష్టపడ్డారని వారి సేవలను మర్చిపోనని అన్నారు. కొత్త, పాత వారి కలయికతో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాల్సిన గురుతర బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని ఆయన అన్నారు. నీళ్లు నిధులు నియమాకాల పేరుతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాలేశ్వరం పేరు తో దోపిడీ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కేసీఆర్ కుటుంబం ఉద్యోగాలు పొందారని అభివృద్ధి కార్యక్రమాల పేరుతో అధిక నిధులు కేటాయించి నిధులు కేసీఆర్ కుటుంబం దోచుకుని తిన్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలకుల వైఖరిని చూసి ప్రజలు అసహించుకుని గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పాతాళంలో పాతర పెట్టారని విమర్శించారు. ప్రజల ఆశీర్వాదంతో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గత మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసినా ఆర్థిక ఇబ్బందులు ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ హామీలను నెరవేర్చామని, యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టిందని అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇప్పటికే 30వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించడం జరుగుతుందని ఇప్పటికే తొలి విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగినది అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని బిజెపి కి క్యాడర్ లేదని అందుకే ఆయా పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని వారిలో నిజాయితీపరులైన వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం జరుగుతున్నదని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో స్థానంలో 20 వేల మెజార్టీ పరకాల నియోజకవర్గం నుండి చూపిస్తామని అధిష్టానానికి మాట ఇచ్చానని మాట నిలుపుకునేందుకు ప్రతి కార్యకర్త ఒక పార్లమెంటు మెంబర్గా భావించి పూర్తి సమయం కేటాయించి పనిచేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మచ్చ సుమన్, ఎస్ సెల్ పట్టణ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, రాయపర్తి ఎంపీటీసీ ఫర్నీ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుగాల రమేష్, గూడెల్లి సదన్ కుమార్, మోహన్, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు ఈర్ల చిన్ని, దుబాసి వెంకటస్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 200 రోజులకు పెంచాలి

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్.

తరంగాలు/తొర్రూరు

వ్యవసాయ పనులకు యంత్రాలు రావడం వల్ల వ్యవసాయ కూలీలకు కూలి పనులు దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 200 రోజులకు పెంచి కనీస వేతన చట్ట ప్రకారం ఉపాధి హామీ కూలీలకు వేతనాలు అందజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గుర్తురు కంటాయపాలెం గ్రామాలలో ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి యాకూబ్ పరిశీలించి సదుపాయాల గురించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ ఎండాకాల అలవెన్స్ కింద మార్చి ఏప్రిల్ వేఒ నెలలో ఉపాధి హామీ కూలీలకు వేతనాన్ని పెంచి ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ యంత్రాలు పెరగడం వల్ల కూలీలకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం కింద ఉపాధి హామీ కూలీలకు పని దినాలు పెంచలేని ఎడల నిరుద్యోగ భృతి ప్రభుత్వం అందజేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులను పట్టణాలలో కూడా వర్తింపజేయాలని అన్నారు. 60 సంవత్సరాలు దాటిన భూమి లేని నిరుపేద ఉపాధి హామీ కూలీలకు 5 వేల రూపాయల పెన్షన్ అందజేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలు పెన్షన్ ఎడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

మంత్రులు క్షేత్ర స్థాయి లో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వాలి

-ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలి.

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్ప గూడెం, అన్నారం గ్రామాలలో నీరులేక ఎండిపోయిన పంటపొలాలు వారి ఆధ్వర్యంలో సిపిఎం బృందం పరిశీలించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారులి. సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని మండలాలో అనేక గ్రామాలలో సుమారు కొన్ని వందల ఎకరాలు పంట చేతికందే సమయంలో పూర్తిగా ఎండిపోవడం జరిగాయని ముఖ్యంగా వరి పంటలు రైతులకు కోతకు వచ్చే దశలో మరియు మరికొన్ని పాలు పోసుకొని ఈనే దశలో ఈ రకంగా పంటలు ఎండిపోవడం జరుగుతుంది. సుమారు ఒక ఎకరాకు 25 వేల నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచనే పరిస్థితిలో అప్పుల బాధలతో అల్లాడుతున్నారు, కౌలు రైతుల పరిస్థితి ఇంకా గోరంగా ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గం లో అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుండి తాగునీరు ట్యాంకర్ల ద్వారా తీసుకొచ్చి కాలం గడుపుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగము, మంత్రులు,ప్రభుత్వ అధికారులు తక్షణమే ప్రత్యేక సమావేశం నిర్వహించి ముఖ్యంగా వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు కలిసి ఎండిపోయిన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అన్నారు. తాగునీరు సమస్య కోసం మండల స్థాయి అధికారులు స్పెషల్ అధికారులు గ్రామా కార్యదర్శులతో సమావేశం నిర్వహించి టాంకర్ల ద్వారా తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరించి అదే రకంగా మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో రెండు పూటలా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,రైతు సంఘం నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, శ్రీను, నాగయ్య, నాగరాజు, రవి రైతులు పాల్గొన్నారు.

డాక్టర్ అనితా రెడ్డి కి బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ అవార్డు

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించు కుని ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమీషన్ తెలంగాణా రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ విజిలెన్స్ మానిటరింగ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి కి బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ అవార్డును, నర్సంపేట లోని హృదయ స్పందన హెూప్ సొసైటీ,ఎస్. టివి వారి చేతులమీదగా అందించడం జరిగింది. అనాధలకు, దివ్యాంగుల కు, వృద్ధులకు, మహిళలకు, పర్యావరణ పరిరక్షణ కోసం, వినియోగదారుల రక్షణ చట్టం కోసం, ఎన్నో సమాజిక హితం కోసం గత ఇరవై అయిదు సంవత్స రాలుగా ఆమె చేస్తున్న సేవలు గుర్తించి అందించామని నిర్వహ కులు పెండెం శివానంద్,రాజేశ్వరి, స్పందన తెలిపారు. డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ అవార్డులు, సన్మానాలు, ప్రశంసాపత్రాలు అందుకున్నప్పుడు సంతోషంగా ఉన్న బాధ్యతలను పెంచుతాయని, ఇకముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. మహిళలు తమ ఆలోచనలను ఆచరణలో పెట్టే స్థాయికి, ప్రశ్నించే స్తాయిలో ఉండి, ఆర్థిక ఎదుగుదల, సమాజ, కుటుంబ సహకారం దొరికినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్, సురేష్, నల్లా భారతి తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రదీప్ రెడ్డి



తొర్రూరు/తరంగాలు

బిఆర్ఎస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టణ కేంద్రంలోని బీరప్ప నగర్ కు చెందిన అనుమాండ్ల ప్రదీప్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు సుధీర్,నల్లమాస ప్రమోద్, కాలు నాయక్, కుర్ర శ్రీనివాస్ గౌడ్,కర్నే నాగరాజు, తాళ్ల పెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

-అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి

తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి

వైద్యం పేరిట ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎండి అంజాద్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడలోని చిన్నపిల్లల ప్రైవేట్ ఆస్పత్రులు వైద్యులు వైద్యం పేరిట పిల్లల ప్రాణాలతో చెలగాటమారుతున్నారని ఆరోపించారు. వైద్యం అందిస్తున్నామని నటిస్తూ వైద్యం అందించకుండా మూడు రోజులపాటు తన తమ్ముడికి కుమారుడిని ఆసుపత్రిలో ఉంచుకొని నిర్లక్ష్యం వహించార ని ఆరోపించారు. చివరికి గుండె సమస్య ఉందని వెంటనే హైదరాబాద్కు తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. ఎలాంటి జబ్బు లేకుండా ఆస్పత్రిలో ఉంచుకొని వేలాది రూపాయలు వసూలు చేశారని చివరికి హైదరాబాద్ కు పంపించి చేతులు దులుపుకున్నారని ధ్వజమెత్తారు. మిర్యాలగూడలో ప్రైవేట్ ఆస్పత్రిలో మాఫియా నడుస్తుందని కనీసం ప్రాథమిక చికిత్స కూడా అందించడం లేదని వైద్యం పేరిట ప్రజల రక్తం తాగుతున్నారని విమర్శించారు. వైద్యం పేరిట డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై వైద్యాధికారులు చర్యలు తీసుకొని పేద ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. అవాజ్ జిల్లా నాయకులు అఫాన్ అలీ, ఖాజా మొయినోద్దీన్ తదితరులు ఉన్నారు.

RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper

ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బుధవారం నాడు మిర్యాలగూడ బిజెపి శాఖ ఆధ్వర్యంలో మోడీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ. వికసిత్ భారత్ వికసి తెలంగాణ మోడీ ప్రభుత్వం హామీలో భాగంగా..%చీఎ% -167. మిర్యాలగూడ టు కోదాడ 47 కిలోమీటర్ మేర ఆఫ్ గేడేషన్ తో 2 వెండ్లు సోలార్ట్ రహదారి 320 కోట్లతో నిర్మాణం చేయడం జరిగింది మిర్యాలగూడ ప్రజలకు అవాంతరాలు లేకుండా తక్కువ ఖర్చుతో వేగవంతమైన ప్రయాణం చేసేలా అద్భుతమైన రోడ్డు నిర్మాణం చేసిన మోడీ కి మిర్యాలగూడ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతూ మిర్యాలగూడ బిజెపి శాఖ పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్ కుమార్... బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి.. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్.. బిజెపి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత .. బిజెపి రాష్ట్ర నాయకులు బంటు సైదులు . బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ . చిల్లంచర్ల అభి.. పెదమాం భరత్.. నవీను . అశోక్ రెడ్డి పాల్గొన్నారు

రోడ్డు వేయలే... గుంత పూడ్చలే

- గుంతలు తవ్వి, కంకర పోసి వదిలేసిన వైనం
- గాయాల పాలవుతున్న వాహనదారులు
- మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్, పూర్తి స్థాయిలో చేయని మరమ్మతు పనులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



తరంగాలు/తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రం లోని 11వ వార్డు పెద్ద చెరువు ప్రాంతం లో గత రెండు నెలల క్రితం సీసీ రోడ్లు వేసేందుకు రోడ్డు చదును చేసి కంకర పోసి రోడ్డు నిర్మాణ



పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. కంకర పోసి వదిలేసిన రోడ్ల పై వెళ్తున్న వాహన దారులు కింద పడి గాయాల పాలైన సంఘటనలు ఉన్నాయి. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే సీసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నారు. పెద్ద చెరువు దగ్గర సీసీ రోడ్డు కోసం చదును చేసే క్రమం లో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి పోయింది. దాని మరమ్మతు కోసం గుంతను తీసి పూడ్చి వేయకుండా అలాగే వదిలేశారు. మరమ్మత్తు పనులు పూర్తి స్థాయి లో చేయకపోవడం తో నీరు లీక్ అవుతుంది. తిరిగి అవే నీరు ఇళ్లలోకి నల్లాల ద్వారా సరఫరా చేయడం తో కలుషితం అవుతున్నాయి. కలుషిత నీరు వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సీసీ రోడ్డు పనులు, మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్ కోసం గుంత తీసి రెండు నెలలు కావస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ విషయమై పలుమార్లు మునిసిపల్ సిబ్బందికి, పాలకవర్గానికి తెలియజేసిన ఎలాంటి స్పందన లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మునిసిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఆరుగురు అంతరాష్ట్ర డిజిల్ దొంగల అరెస్ట్

తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:

గత కొన్ని రోజులుగా నల్గొండ, సూర్యపేట జిల్లాలో రహదారుల వెంబడి పార్క్ చేసి ఉన్న లారిల నుండి డిజిల్ దొంగతలనాలకు పాల్పడుతున్న ఆరుగురు ముఠా సభ్యులను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుండి 6 లక్షల రూపాయల నగదు తో పాటు 700 లీటర్ల డీజిల్,మూడు ఇన్నోవా వాహనాలు,ఒక జైలో వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు .గత కొన్ని రోజులుగా నల్గొండ, సూర్యపేట జిల్లాలోని రహదారుల వెంబడి పార్క్ చేసియున్న లారిలను టార్గెట్ గా చేసి, డ్రైవర్లు నిద్రమత్తులో ఉన్న సమయంలో లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టిగాని లేదా స్క్రూలు తీసిగాని డీజిల్ ను దొంగిలించుకొని ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఇన్నోవా వాహనాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి తరలింస్తూ నేరాలకు పాల్పడుతున్న ముఠాను నల్గొండ ఎస్పీ చందనా దీప్తి ఐపియస్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, మిర్యాలగూడ రూరల్ సిఐ, కె. వీరబాబు ఆద్వర్యంలో వాడపల్లి ఎస్ఐ,వారి సిబ్బంది, సిసియస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు సహాయంతో ఇట్టి నేరాలకు పాల్పడుతున్న నేరస్తులను పట్టుకొని పలు నేరాలు చేధించి తదుపరి నేరములు కాకుండా అడ్డుకొని అద్భుతమైన ప్రతిభతో పోలీస్ లపై ప్రజలకు ఉన్న నమ్మకాని మరింత పెంచడం జరిగింది. నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీస్ లకు పట్టుబడుతామనే భయాన్ని నేరస్తులకు కలిగించడం జరిగింది.నేరస్తుల వివరములు:

1) బాణావత్ బాలబద్దునాయక్ , బాలు నాయక్ తండ్రి కోటేశ్వర్ రావు, వయస్సుబీ 30 సంవత్సరాలు, కులం: య-లంబాడ యస్ టి , వృత్తిబీ వ్యవసాయం, నివాసం: సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా. 2) బాణావత్ గోవింద్ నాయక్ తండ్రి నాగ్యా నాయక్, వయస్సుబీ 33 సంవత్సరాలు, కులం: యస్ టి, వృత్తిబీ వ్యవసాయం, నివాసం: సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా.. 3) మేరజుత్ శ్రీను నాయక్ తండ్రి కాంత నాయక్, వయస్సుబీ 35 సంవత్సరాలు, కులం: య-లంబాడ యస్ టి, వృత్తిబీ వ్యవసాయం, నివాసం: సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా. 4) ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్ తండ్రి బిక్ర నాయక్, వయస్సుబీ 27 సంవత్సరాలు, కులం: యస్ టి, వృత్తిబీ వ్యవసాయం, నివాసం: సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా. 5) వద్య రాజు నాయక్ తండ్రి హరినాయక్, వయస్సుబీ 23 సంవత్సరాలు, కులం: యస్ టి -లంబాడ, వృత్తిబీ ఆటో డ్రైవర్, నివాసం: కొత్తపల్లి గ్రామం, నేరేడుగొమ్ము మండలం నల్లగొండ జిల్లా. 6) మేరజుత్ బాబ్రీ నాయక్ తండ్రి జీన నాయక్, వయస్సుబీ 40 సంవత్సరాలు, కులం: యస్ టి-లంబాడ, వృత్తిబీ కూలి, నివాసం: సీతారాంపురం తండా గ్రామం, బోల్లపల్లి మండలం, పల్నాడు జిల్లా కు చెందిన వారు గా గుర్తించారు. పైన చూపబడిన ఆరుగురు నేరస్తులు వారి సొంత గ్రామం సీతారాంపురం తండా, పల్నాడు జిల్లా నుండి (03) ఇన్నోవా వాహనాలు (01) జైలో వాహనాలలో రాత్రి సమయంలో నల్గొండ,సూర్యపేట జిల్లా పరిదిలోని హైవే ల వెంబడి పార్క్ చేయబడి ఉన్న లారి లను టార్గెట్ గా చేసి, డ్రైవర్లు నిద్రమత్తులో ఉన్నది గమనించి లారీ డీజిల్ ట్యాంక్ తాళాలు పగులగొట్టిగాని లేదా స్క్రూలు తీసిగాని పైప్ సహాయంతో డీజిల్ ను క్యాన్ లలో నింపుకొని వారి యొక్క ఇన్నోవా, జైలో వాహనాలలో ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలించి , దొంగిలించిన డీజిల్ ను అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. అదేవిధంగా గత నెల రోజులుగా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన నేనవత్ టాకు నాయక్, టాగూరు తండ్రి లక్ష్మ అను అతడు వీరి వద్ద నుండి సుమారు 1500 లీటర్ల డిజిల్ ను తక్కువ దరకు కొనుగోలు చేయడం జరిగినది. సదరు వ్యక్తి నుండి ప్రస్తుతం 700 లీటర్ల డిజిల్ ను స్వాదినపరుచుకొనైనది. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. నేర పరిశోధనలో భాగంగా బుధవారం తెల్లవారు జాము సమయమున వాడపల్లి యస్ ఐ తన సిబ్బంధి తో కలసి పెట్రోల్లింగ్ లో భాగంగా ఆర్టీఏ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనికి చేయుచుండగా అదే సమయంలో సదరు నేరస్తులు ఆరుగురు రెండు రెండు ఇన్నోవా వాహనాలలో ఆంద్ర వైపుకు వెళ్తుండగా, వారిపై అనుమానం కలిగి వాహనాలను తనికి చేయగా వాటినందు డీజిల్ క్యాన్ లు మరియు పైప్ లు కలిగి ఉండగా వారిని పట్టుబడు చేసి విచారించగా సదరు వ్యక్తులు తాము చేసిన నేరం ను ఒప్పుకున్నారు. ఈ కేసులను చేధించి ప్రజలకు పోలీస్ ల పై మరింత నమ్మకం కలిగేలాచేసిన సిఐ,మిర్యాలగూడ రూరల్, వాడపల్లి యస్ఐ ని,వారి సిబ్బంది ని ఎస్పి అభినందించారు.

మర్యాదపూర్వకంగా కలిసి డిఎస్పిని సన్మానించిన విద్యుత్ ఉద్యోగుల

తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి

సూర్యాపేట జిల్లాలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియు నల్గొండ జిల్లా అధ్యక్షులు మారం శ్రీనివాస్ మరియు సూర్యాపేట జిల్లా కార్యవర్గం సూర్యాపేట డిఎస్పి. డి.రవికుమార్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువా బొకెతో సత్కరించి విద్యుత్ బిసి డైరీ క్యాలెండర్ బహుకరించడం జరిగినది విద్యుత్ బిసి ఉద్యోగులు. డిఎస్పి రవికుమార్ మాట్లాడుతూ కరెంట్ ఉద్యోగుల ప్రాణాలకు తెగించి 24 గంటలు డ్యూటీలో ఉంటూ కరెంటు ఇస్తున్నందున మీరు జాగ్రత్తలు పాటిస్తూ వినియోగదారులకు కరెంటు పోతే వెంటనే ప్రాబ్లం సాల్వ్ చేసే విధంగా అందుబాటులో ఉండాలని ప్రజలు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సెల్ఫోన్ వాడటంలో కూడా అప్రమత్తంగా ఉండాలి ఆన్లైన్ మోసాలు చాలా జరుగుతున్నవి వాటికి గురికావద్దని మోసపూరితమైన కాల్స్ గాని ఫేస్బుక్లో విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ యువత గంజాయికి దుర్వ్యాలవాట్లకు దూరంగా ఉండాలని విద్య తోటే ఏదైనా సాధించగలమని విద్యతొ మంచి భవిష్యత్తు ఉన్నదని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో లోడే శ్రీనివాసరావు సూర్యాపేట జిల్లా అధ్య క్షులు, వంగర కృష్ణారావు సూర్యాపేట డివిజన్ అధ్యక్షులు, మునగాల.వెంకటేశ్వర్లు. సూర్యాపేట డివిజన్ కార్యదర్శి , టి.పిచ్చయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు, బెల్లంకొండ.భరత్కుమార్ సూర్యాపేట జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్, డి.శ్రీనివాసరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వల్లపు. రమేష్ జిల్లా కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలి

తరంగాలు న్యూస్ తొర్రూర్....

తొర్రూర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న వివిధ విభాగాల లో పని చేస్తున్న కార్మికులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలను వెంటనే విడుదలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. నేడు తోరూర్ మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు కార్మికులతో కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ 12 నెలల వేతన బకాయిలు 93 మంది కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రావిడెంట్ ఫండ్ వేతనాల్లో కట్టయిన కార్మికుల పేరుతో జమ కావటం లేదని అన్నారు. %జుూ×% కార్డు లేక కార్మికులు అనేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటూ అప్పులపాలవుతున్నారని అన్నారు. ప్రతి నెల 5వతారీఖున కార్మికులకు వేతనాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రసాద్ కోశాధికారి అరవపల్లి వెంకన్న యాకయ్య నవీన్ బిక్షపతి వెంకన్న మహేష్,రామస్వామి చంద్రయ్య నరసమ్మ తదితరులు పాల్గొన్నారు. స్పందించిన కమిషనర్ వీలైనంత తొందరలో సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.....

మావోయిస్టు పునరావాస పోస్టర్లు

-ఎస్సై..ఆర్ అశోక్...

తరంగాలు/ వెంకటాపురం :-

వెంకటాపురం పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాలలో మావోయిస్ట్ లకు పునరావాసం కల్పించడానికి సంబంధించిన పోస్టర్ లను " మావోయిస్ట్ లార మీ కుటుంబం ఎదురుచూస్తోంది ! మీ ఊరు రమ్మంటుంది !! మీ స్వేచ్ఛకు, అభివృద్ధికి భరోసా తెలంగాణ ప్రభుత్వం కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడండి! అమూల్యమైన జీవితాన్ని కాపాడుకోండి!! మా వద్దకు వచ్చిన వెంటనే మీ ఇంటికి వెళ్లొచ్చు, మీ పునరావాసం తెలంగాణ ప్రభుత్వ హామీ' ప్రజలకు వివరిస్తూ అన్ని గ్రామాలలోను వేయడం అయినది.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

తరంగాలు/కేసముద్రం/

బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాల కేసముద్రం స్టేషన్ లో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా, విద్యార్థులే ఉపాధ్యాయులుగా బోధన చేయడం జరిగింది, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కీర్తి ప్రణవి, ఉపాధ్యాయులుగా చిట్టి మల్ల రిషిత, బోళ్ల వైష్ణవి, గుర్రం గౌతమి, షేక్ సానియా, ఎండి నాసియా, జెల్లంపల్లి రచన, కాటమల్ల అక్షిత, దాస్యం నివేదిత, రాపోల్ రాకేష్, తేళ్ల ప్రేమ్,, వడ్డే పోయిన నవీన్, పీఈటిగా ధర్మారపు ప్రణీత్, అటెండర్ గా బొంత శరత్, విధులు నిర్వహించారు. కృత్యాధార బోధనతో చాలా చక్కగా బోధించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతి దాత మడుపు రవీందర్ ప్రమీల అందజేశారని ప్రధానోపాధ్యాయురాలు బాణాల ప్రమీల పిల్లలలో సృజనాత్మకత వెలికి తీసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కీర్తి నాగయ్య, ఏ జ్యోతి శ్రీ, కాంప్లెక్స్ సి ఆర్ పి బి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

మాజీ మంత్రి ఎర్రబెల్లికి ఎదురుదెబ్బ

- ఎర్రబెల్లి ప్రధాన అనుచరులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక
- అసంతృప్తితో అందరూ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ వైపు చూపు





తరంగాలు/తొర్రూరు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఎంపీ ఎన్నికల ముందు ఆట మొదలెట్టిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, పాలకుర్తిలో నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని ఖాళీ చేసే దిశగా అడుగులు వేస్తున్న అత్తకోడళ్లు తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన తొర్రురు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం, ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నాం, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ గల్లంతే అన్నారు. ఎవరు అధైర్యపడొద్దు అందరికి అండగా ఉంటాం. పాలకుర్తి గడ్డ.. కాంగ్రెస్ అడ్డ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి బుధవారం తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు దొంగరి రేవతి, బిజ్జాల మాధవి, ముఖ్య నాయకులు దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, యూత్ నాయకులు దొంగరి ఉపేందర్ లతోపాటు పలువురు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల సమక్షంలో పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.. కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ పతనం కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ కు బిఆర్ఎస్ పోటీ కాదని, కేవలం బిజెపి పార్టీనే కాంగ్రెస్ పార్టీకి పోటీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త అని చూడకుండా అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తామన్నారు. త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 50 వేల మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ భూసాని రాము, కాంగ్రెస్ నాయకులు విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య, ప్రసాద్ రెడ్డి, అచ్చిరెడ్డి, హనుమాండ్ల నరేందర్ రెడ్డి, బిక్షం గౌడ్, శ్రావణ్ కుమార్, వరప్రసాద్ కిషన్ యాదవ్,రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించండి

-ఎంపీడీఓ.రామకృష్ణ

పినపాక/తరంగాలు

ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా వేసిన దృష్టిలో ఉంచుకోని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు. బుధవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పనులు కోరిన ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను పంచాయతీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్కు టార్గెట్లను నిర్దేశించామన్నారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో వేతనదారులకు విధిగా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ వుండే విధంగా వేతనదారులకు పనులు చేయించాలన్నారు. ఏప్రిల్, మేలో నెలలో ఎండల తీవ్రతను దృష్టిలో వుంచుకుని మండుటెండలో కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వేతనదారులతో పనులు చేయించాలన్నారు. ప్రతి పనికి విధిగా ఫోన్లో ఫోటోలు, వీడియోలు తీసి భద్రపరచుకోవాలని అధికారులు అడిగినప్పుడు వాటిని వర్క్ ఫైల్స్ ఆధారంగా చూపించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

జస్టిస్ చంద్ర కుమార్ ను కలిసిన వరికేల

తరంగాలు /నడికూడ:

రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ను వరంగల్ నగరంలో మంగళవారం తెలంగాణ రైతు రక్షణ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు కలిశారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జస్టిస్ చంద్ర కుమార్ తో వరికెల కిషన్ రావు చర్చించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని, రైతుల పక్షాన తెలంగాణ రైతు రక్షణ సమితి చేస్తున్న పోరాటానికి అండగా నిలవాలని జస్టిస్ చంద్రకుమార్ కు వరికెల కిషన్ రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ పాల్గొన్నారు

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

తరంగాలు/కేసముద్రం/

బుధవారం కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు గణపతి పూజ, పుణ్యాహ వచనం, మండపారాధన కార్యక్రమాల అనంతరం వేదపండితుల సమక్షంలో ఉదయం 11 గంటలకు గ్రామ ప్రజలచే బొడ్రాయి వద్ద జలాభిషేకాలు, అలంకరణ, గ్రామ దేవతల వద్ద జలాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు మండపం వద్ద లక్ష్మీ గణపతి పూజ, నవగ్రహ పూజ, దుర్గా వాస్తు హోమాలు నిర్వహించి, తదుపరి పూర్ణాహుతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. సాయంత్రం ముత్యాలమ్మకు బోనాలు సమర్పించి గ్రామ ప్రజలు తమ మొక్కులు చెల్లించుకున్నారు. బొడ్రాయి వార్షికోత్సవం సందర్భంగా బంధువులతో ఊరువాడ సందడిగా మారింది. బొడ్రాయి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన హోమం, పూజా కార్యక్రమాలలో లింగాల పిచ్చయ్య, కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, మాందాటి వెంకట్ రెడ్డి, గంట బాలకృష్ణారెడ్డి, పులిగిల్ల గుట్టయ్య దంపతులు పాల్గొని పూజాది కార్యక్రమాలను నిర్వహించగా, బొడ్రాయి కమిటీ, మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి, పెరుమాండ్ల ఎల్లా గౌడ్ ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సమకూర్చారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు

-విద్యార్థులను ప్రోత్సహించడం లో సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం-కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య

-సహాయం అనే పదానికి నిలువెత్తు నిదర్శనం చిలువేరు సమ్మయ్య గౌడ్:రాచర్ల రాములు

-విద్యార్థులకు ప్రోత్సాహకారంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు: పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య

-10/10 గ్రేడ్ సాధించిన ప్రతి విద్యార్థికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున 5,116 రూ లు ప్రోత్సాహక బహుమతి

తరంగాలు/కేసముద్రం/

ఽసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలోని పదవ తరగతి విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్,షార్ప్నర్, ఎరేజర్ లతో కూడిన పరీక్ష సామాగ్రి కిట్ లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు.పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషుల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మంచిగా చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని, దేవాలయం లాంటి పాఠశాలలో భగవంతుడి స్వరూపం లాంటి ఉపాధ్యాయుల పాఠాలను శ్రద్ధగా విని, కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో చదువుకున్న వారికి మాత్రమే మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు కూడా ఉన్నత స్థాయి చదువుతో మంచి గుర్తింపును సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య మాట్లాడుతూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమని, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు ప్రభుత్వ పాఠశాలల పట్ల మక్కువ ఎక్కువ అన్నారు.అదేవిధంగా ఎన్ని లక్షలు సంపాదించిన సహాయం చేసే వారు లేని ఈ రోజుల్లో మండల కేంద్రంలో అనేకమంది నిరుపేదలకు ఎన్నో రకాలుగా సహాయం చేస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలలో పరీక్ష సామాగ్రిని అందజేయడం గర్వించదగ్గ విషయమని ఏ పదవి లేనప్పుడే ఎన్నో విధాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న అతడు రాజకీయాల్లోకి అరంగేట్రం చేసినా కూడా మేమంతా కలిసికట్టుగా మా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాచర్ల రాములు మాట్లాడుతూ సహాయం చేయాలని మంచి వ్యక్తిత్వం కలిగి నిరుపేదలు ఎదురు చూడకుండానే సహాయాన్ని వారి తలుపు తట్టి అందజేయడం గమనార్హం అని ఇలాంటి వ్యక్తి సమాజానికి అవసరమని,వీరి ఫౌండేషన్ ద్వారా అందే సేవలు చాలా గొప్పవని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే ఒక లక్ష్యంతో ఏమీ ఆశించకుండా సమ్మి గౌడ్ సేవలు అందజేస్తున్న సమ్మయ్య గౌడ్ కి మా తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని, కొంతమందికి ధనం ఉండి గుణం ఉండదు, కొంతమందికి గుణం ఉండి ధనం ఉండదు కానీ అవి రెండు కలిగియున్న సమ్మయ్య గౌడ్ ను చూసి అతడు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలను గుర్తించి అందరము వారికి చేదోడు వాదోడుగా నిలబడాలని,సమాజం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన చిలువేరు సమ్మయ్య గౌడ్ భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.స్వార్థం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయంగా ముందుకు వస్తూ ఉన్నదాంట్లో సమాజంలోని నలుగురికి సహాయం చేస్తూ తలలో నాలుకలా,కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దామర కొండ ప్రవీణ్ కుమార్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల నరసయ్య,మాజీ సర్పంచ్ కందుకూరి దాసు,వల్లాల రాజేందర్,శ్రావణ్, గొడిశాల వెంకన్న, మెంచు వంశీ,శీలం యాకన్న,తీగల శ్రీను, ఉప్పలయ్య, రవి, నాగన్న, ఉమ్మయ్య, భాస్కర్,శీలం మహేష్, కొండేటి కళాధర్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper

మహిళల హక్కులను హరిస్తున్న బిజెపి పాలకులు

-రాజ్యాంగ హక్కులను రక్షించుకు నేందుకు పోరాడుదాం..

-మార్చి 7 తేదీన మహబూబాబాద్ లో జరుగు అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవ సభను జయప్రదం చేయండి... పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు శివారపు శారద

తరంగాలు/కేసముద్రం/

దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్త్రీలపై విచ్చలవిడిగా దాడులు జరుగు తున్నాయని ఈ దాడులకు మోడి ప్రభుత్వం అండగా నిలుస్తున్నాయని, రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం హరించి వేస్తున్నారని ప్రగశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు శివారపు శారద అన్నారు. ఈ సభకు పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ వి సంధ్యక్క పాల్గొంటారని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 114వ పోరాట దినోత్సవం కేసముద్రంలో నిర్వహించారని. ఈ సందర్భంగా శివారపు శారద మాట్లాడుతూ, మణిపూర్ అనాగరిక దాడులు నుండి బిల్కిస్ భాను,రేజర్లపై లైంగిక దాడులు, కథువాలో ముస్లిం మైనర్ బాలికను గర్భగుడిలో అత్యాచారం చేసి చంపిన ఘటనలు,ఉత్తరప్రదేశ్ హద్రాస్ దళిత బాలికపై లైంగిక దాడి హత్య,గుజరాత్ లో మహిళలపై జరుగుతున్న దాడులు పెరిగి పోయాయని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. 114 సంవత్సరాల

ప్రగతిశీల మహిళా సంఘం POW
మహబూబాబాద్ జిల్లా

క్రితం ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా పోరాట దినోత్సవాన్ని జరుపు కుంటున్నా రని ప్రపంచ మహిళల పోరాట దీక్షతో రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణకు బిజెపి ప్రభుత్వం మహిళలపై చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కమిటీ ఇచ్చిన ప్రకారం ఉద్యమించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తుర్క రాధమ్మ , జాటోత్ మంజుల, గూగుల్లో తార, బోడ తార, సాంబ లక్ష్మి, అందె నీల, రజిత, కమిలీ, ఆంగోత్ లలిత, సుమతి, సోనా, రంగమ్మ, రాధిక, కౌసల్య నీలమ్మ, మీని,తదితరులు పాల్గొన్నారు.

ఆయన ఉంటేనే అభివృద్ధి సాధ్యం

- మా గ్రామాలను వచ్చిన చూసిన అధికారి ఆయనే

- ఎంపీవోను కలిసిన వలస ఆదివాసి గ్రామాల ప్రజలు

పినపాక/తరంగాలు

ఇంతవరకు వలస ఆదివాసి గ్రామాలను చూసిన అధికారి లేదని, కానీ ప్రస్తుతం పినపాక మండలానికి వచ్చిన ఎంపీఓ వెంకటేశ్వరరావు సమస్య తెలపగానే తమ గ్రామాలకు వచ్చారని, గతంలో తాగునీటి కోసం అనేక సమస్యలు పడ్డామని పినపాక మండలంలోని తొమ్మిది ఆదివాసి వలస గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పినపాక మండలం సుందరయ్య నగర్ గ్రామంలో తాగు నీటి సమస్యను తెలుసుకొని తమ గ్రామానికి వచ్చి వెంటనే స్పందించి సాయంత్రం వరకు అక్కడే ఉండి పనిచేసే తమ గ్రామానికి తాగునీరు అందించారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ అన్నారు. ఆ నమ్మకంతోనే 9 గ్రామాల వలస ఆదివాసి ప్రజలం బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పినపాక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీఓ వెంకటేశ్వరరావును కలిసి సమస్యలు తెలిపామన్నారు. ఇలాంటి అధికారి ఉంటేనే తమ సమస్యలు దూరం అవుతాయని తెలియజేశారు. ఇంతకాలం తమ కష్టాలు విన్నవారు కానీ తీర్చిన వారు కానీ లేరన్నారు. ఎంపీఓ వచ్చిన అనతి కాలంలోనే సార్ కు చెబితే సమస్య తీరుతుంది అనే నమ్మకం మండలంలో కలిగిందన్నారు. వారి సమస్యలు విన్న

ఎంపీఓ వెంకటేశ్వరరావు స్పందిస్తూ వెంటనే గ్రామాలను సందర్శిస్తానని వారికి తెలియజేశారు. కొద్ది రోజుల్లోనే తాగునీటి సమస్యను పూర్తిగా జిల్లా అధికారుల మండల అధికారుల సమన్వయంతో పూర్తి చేస్తానని తెలియజేశారు. తాను కేవలం తన విధులు మాత్రమే నిర్వహిస్తున్నారని కొత్తగా గ్రామాలకు చేసింది ఏమీ లేదన్నారు. ఆయన ఉన్నాడు ఆయన విన్నాడు అనే నమ్మకం వలస గిరిజనులలో సైతం కల్పించారు సమస్య వినడమే కాదు వెంటనే స్పందించే అధికారికి ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంత గిరిజనులుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలస ఆదివాసి గ్రామాల ప్రజలు పాల్గొని ఎంపీవో కు కృతజ్ఞతలు తెలియజేశారు.

అధైర్య పడకండి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

-మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్

తరంగాలు/మహబూబాబాద్/

గత మూడు రోజుల క్రితం గూడూరు మండల కేంద్రంలోని భూపతి పేట గ్రామానికి చెందిన పత్రి వెంకటయ్య, ఇల్లు విద్యుత్ షాక్ సర్క్యూట్ అవడంతో పూర్తిగా దగ్ధం అవడం జరిగింది, అట్టి విషయాన్ని తెలుసుకున్నటువంటి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ బుధవారం ఆ యొక్క కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే వారి యొక్క కుటుంబానికి తొలి విడత లోనే ఇందిరమ్మ ఇల్లును వచ్చే విధంగా చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున వారికి వర్తించే ప్రతి పథకాన్ని వచ్చేలా చూస్తానని వారికి భరోసా ఇచ్చారు. అలాగే వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని వారికి హామీ ఇచ్చారు అధర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా ఇస్తూ ధైర్యం నింపారు.

నాగరం పెద్ద చెరువు పనులకు శంకుస్థాపన

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

బుధవారం రోజు హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని నాగారం పెద్దచెరువు ఆయకట్టు పునరుద్ధరణ,సుందరీకరణ పనులకు శంకుస్థాపన లో బాగంగా పూజ కార్యక్రమం పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల సహకారంతో హసన్ పర్తి మండల నాగారం పెద్ద చెరువు ఆయకట్టు కోసం సుమారు 20 కోట్ల రూపాయలతో బుధవారం రోజు ఆయకట్ట పునరుద్ధరణ, సుందరీకరణకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని దీన్ని త్వరగా పూర్తిచేసి ప్రజల మధ్యలోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేయటం జరిగింది. కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పనులను మూడు నెలల్లోనే పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి చేస్తానని చెప్పారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక గ్రామ నాయకులు,ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిళి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి,మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు సౌరం చరణ్,గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్,ఈఈ, డిఈ,ఏఈ,ఎమ్మార్వో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

తునికాకు సేకరణ టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలి

-ప్రూనింగ్ పనులు చేపట్టాలి

-కట్టరేటు 5 రూపాయలు ఇవ్వాలి

-గిరిజనుల జీవనాదారం పై దెబ్బ కొడితే ఉద్యమం ఉధృతం చేస్తాం

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంగం

పినపాక/తరంగాలు

తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలిచి, ప్రూనింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ,తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెర్ప సత్యం, కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 194 తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవాల్సి ఉండగా కేవలం 26 యూనిట్లకే టెండర్లు ఖరారు చేయడం వల్ల 168 యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు, ప్రభుత్వం సకాలంలో టెండర్లు పిలిచి, ప్రూనింగ్ పనులు ప్రారంభిస్తేనే ఆకు ఎక్కువ నాణ్యత ఉంటుందన్నారు. లక్షలాది మంది ఆదివాసీలు,గిరిజనులు,పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా ఉపాధిని కల్పిస్తున్నదని అన్నారు. ప్రతిఏటా డిసెంబర్, జనవరి నుంచే సేకరణ ప్రక్రియకు సంబంధించిన పనులను అటవీశాఖ మొదలు పెట్టేది. ఈ ఏడాది మాత్రం ఆ ప్రక్రియ నత్తనడకను తలపిస్తున్నదనీ.

ఇప్పటిదాకా టెండర్ల ప్రక్రియనే పూర్తవ్వలేదనీ టెండర్లను,ప్రూనింగ్ ప్రక్రియలను సకాలంలో చేపట్టకుంటే లక్షలాది మంది పేదల ఉపాధికి గండి పడే అవకాశముంది. తునికాకు సేకరణ పనుల జాప్యంతో దీనిపై ఆధారపడిన ఆదివాసీలు,గిరిజనులు,గిరిజనేతరులు ఆందోళనలో ఉన్నారు. పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తున్నది. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసిన తర్వాత ఫిబ్రవరి చివరి వారంలో కొమ్మకొట్టుడు (ప్రూనింగ్)పనులను ప్రారంభిస్తారు. ప్రూనింగ్ తర్వాత 45 రోజులకు తునికాకు ఏపుగా పెరిగి కోతకు వస్తుంది. సకాలంలో, ఎక్కువ ప్రాంతంలో ప్రూనింగ్ జరిగితే ఎక్కువ ఆకు దిగుబడి వచ్చే అవకాశముంటుంది. తద్వారా ఆదివాసీలు ,గిరిజనులు,గిరిజనేతర పేదలకు ఉపాధి ఎక్కువగా దొరుకుతుంది. అయితే,తునికాకు సేకరణకు సంబంధించిన ప్రక్రియలో జాప్యం నెలకొంది. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, జార?ండ్ ,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో టెండర్లు 90 శాతం దాకా పూర్తయ్యాయి. ఇక్కడ అటవీ శాఖ చొరవ తీసుకుని సరిగా స్పందించడం లేదని దీనిని బట్టే అర్థమవుతున్నది. సకాలంలో కొమ్మకొట్టుడు పనులు పూర్తి కాకుంటే పెద్ద ఎత్తున ఉపాధిని కార్మికులు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. తునికాకు సీజన్‌లో ఒకొక్క కుటుంబం 30 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు సంపాదించుకుంటుంది. అంతే మొత్తాన్ని బోనస్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇస్తుంది. ఈ తునికాకు సీజన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకునే ఆదివాసీ గిరిజనులు పెండ్లి, తదితర శుభకార్యాలను పెట్టుకుంటారు. దీనిపై ఆధారపడే సంతల్లో,మార్కెట్‌లో ఆర్థిక కార్యకలాపాలు బాగా పుంజుకుంటాయి. టెండర్ల సమయంలో ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో కాంట్రాక్టర్లు చెల్లించిన మొత్తాన్ని ఖర్చులు పోనూ మిగతా డబ్బును కార్మికులకే తిరిగి బోనస్ రూపంలో చెల్లించడం ఆనవాయితీ. దీన్ని 2006 నుంచి అమల్లోకి తెచ్చారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం,ఆటవీశాఖ చొరవ చూపి తునికాకు సేకరణ కూలీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోతే సీజన్‌లో జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలని, తునికాకు కట్ట రేటు 50ఆకుల కొట్టుకు ఐదు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ నాగప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. తునికాకు సేకరణ టెండర్లు ప్రక్రియ పూర్తి చేయాలి.

నేతకాని కులస్థుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయించాలి

-ఏజెన్సీ నేతకాని సంఘం అధికార ప్రతినిధి జాడి శ్రీనివాసరావు.

- నేతకాని కులానికి రాష్ట్ర రాజధానిలో కుల భవనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం

-ఏజెన్సీ నేతకాని సంఘం అధికార ప్రతినిధి జాడి శ్రీనివాసరావు.

పినపాక/తరంగాలు

నేతకాని కులస్థుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ కేటాయించి, బడ్జెట్ కేటాయించాలని ఏజెన్సీ నేతకాని సంఘం అధికార ప్రతినిధి జాడి శ్రీనివాసరావు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలనీ డిమాండ్ చేశారు. బుధవారం కరకగుడెం మండల కేంద్రం లో ఆ సంఘం సమావేశం జరిగింది. అట్టి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వందలాది సంవత్సరాలుగా, తర తరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి, పెరిగి , కులీ నాలీ చేసుకుని బ్రతుకుతున్నామని అన్నారు. మా బ్రతుకులు మారాలంటే పుట్టిన ప్రాంతం లో భూమి పై భుక్తి పై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మాకు హక్కులు కల్పించాలని , నేతకాని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నేతకాని కులస్తులకు ఆర్థికంగా సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర రాజధాని వేదికగా హైదరాబాద్ లో మా కుల భవనానికి 10 ఎకరాల స్థలం కేటాయించి, నిధులు సమకూర్చి, కుల భవనం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మా కుల పేరు నేతకాని అయితే గెజిట్ లో నెట్ కానీ గా రావడం బాధ కరమని ఆవేదన వ్యక్తం చేశారు. గెజిట్ లో వచ్చే అట్టి అచ్చు తప్పుని సరి చేసి నేతకాని గా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి పేదవాడికి బ్రతుకు దెరువు చూపించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాలను కోరారు. మా సమస్యలను పరిష్కరించకుంటే మా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాడి ఈశ్వర్ నేతకాని అధ్వర్యంలో దశల వారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ సమావేశంలో బాడిశ. లక్ష్మయ్య. గోగు. వీరస్వామి. గోగు. శ్రీను, గోగు. క్రిష్ణ, జనగం. చందు. జాడి. రామనాథం, గోగు. కిరణ్, రాంటెంకి. సమ్మయ్య, సల్లూరి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి, బిఆర్ఎస్, బిఎస్పి మూడు పార్టీలు ఒక్కటే నమ్మవద్దు

-పరకాల మండల, పట్టణం ఎస్సీ విభాగం అధ్యక్షుడు బొమ్మ కంటి చంద్రమౌళి

తరంగాలు /పరకాల:

బుధవారం రోజున స్థానిక పరకాల నియోజకవర్గ కేంద్రంలోని పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల మండల, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి మాట్లాడుతూ ఒకరు మతం పేరుతో ఇంకొకరు ప్రాంతం పేరుతో మరొకరు కులం పేరుతో బిజెపి, బీఆర్ఎస్, బి.ఎస్.పి మూడు పార్టీలు తోడై ప్రజాదానాన్ని దోసుకుందామని వస్తున్నారు. దయచేసి గమనించండి ప్రజలారా వాళ్లకు బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది కాబట్టి మతం పేరుతో హత్యలు చేసి, ప్రాంతం పేరు చెప్పి దాడులు చేసి, కులాల పేరు చెప్పి బానిసలను తయారు చేసే పార్టీలను మనం నమ్మవద్దు తెలంగాణలోని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కోరుకోవడం వల్లే ఈరోజు తెలంగాణలోని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చారు. అందువల్లే మనందరం తెలంగాణలో యుద్ధం చేసినాము. మరోసారి యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని, గత ప్రభుత్వాలు మోసపూరితమైన వాగ్దానాలు ఇచ్చి నెరవేర్చక పోవడం వల్లే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తద్వారా ఈ మూడు పార్టీలు తోడుదొంగలై పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడకొడదామని వస్తున్నాయి. మోడీని, కేడిని, బానిసను తయారు చేసే వాళ్ళని ఓటు రూపంలో తరిమి, తరిమి కొట్టే బాధ్యత మనందరిది. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో తీసుకొచ్చినట్లే రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలోకి అధికారంలోకి తీసుకురావాలని కోరుకుందాం అని అలాగైతే కేంద్రానికి అధికారం వచ్చినట్లయితే తెలంగాణ రాష్ట్రం మరింత ఎంతో అభివృద్ధి చెందుతుందని కోరుకుందామని, అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే పేద ప్రజలకు బడుగు, బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, దేశం కోసం ప్రాణలు ఇచ్చిన గాంధీ కుటుంబానికి అండగా నిలుద్దాం రాహుల్ గాంధీ ని ప్రధాని చేయాలని కోరుకుందాం అని, తద్వారా రేపు జరగబోయే వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ అన్ని మండల మరియు పట్టణంలో అత్యధిక ఓట్లు వేయించి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించుకొని కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని సందర్భంగా అన్నారు.

13వ పెళ్లి వేడుకల్లో అల్లు అర్జున్ భార్య స్నేహ వల్లనే నా ఎదుగుదల అంటూ ఎమోషన్

అల్లు అర్జున్, స్నేహారెడ్డిల 13వ పెళ్లి రోజు సందర్భంగా ఈ జంటకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బుధవారం ఈ జంట హ్యాపీ మ్యారేజ్ డేను సెలబ్రేట్ చేసుకుంది. పెళ్లిరోజును పురస్కరించుకుని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా సోషల్ మీడియా వేదికగా 'నేను ఇంత గొప్పగా మారడానికి నీతో బంధమే కారణం' అని ఎమోషనల్‌గా ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అంతేకాదు, ఈ పోస్ట్‌తో పాటు ఆయన షేర్ చేసిన ఫొటోలు కూడా టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. అల్లు అర్జున్, అల్లు స్నేహారెడ్డిల వివాహం 2011లో జరుగగా.. వారికి అల్లు అయాన్, అల్లు అర్హ అనే ఇద్దరు సంతానం ఉన్నారు. అల్లు అర్జున్ హీరోగా 'గంగోత్రి' సినిమాతో పరిచయమై.. అంచెలంచెలుగా ఎదుగుతూ.. ఈ మధ్య వచ్చిన 'పుష్ప' సినిమాతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపును సొంతం చేసుకున్నారు. 'పుష్ప' సినిమాలోని ఆయన నటనకు ప్రపంచమే నీరాజనాలు పలికింది. ఫలితంగా టాలీవుడ్‌కి ఇప్పటి వరకు రాని, లేని నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డ్‌ను అల్లు అర్జున్ సాధించిపెట్టారు. అయితే ఈ కీర్తి ప్రతిష్టలకు కారణం తన భార్య స్నేహారెడ్డితో ఉన్న బంధమే కారణమంటూ అల్లు అర్జున్ తన తాజా పోస్ట్‌లో చెప్పుకొచ్చారు. 'హ్యాపీ యానివర్సరీ క్యూటీ.. మన పెళ్లి జరిగి 13 సంవత్సరాలు పూర్తయ్యాయి. నా ఈ అభివృద్ధికి నీతో ఈ బంధమే కారణం. నీ ప్రశాంతతతో నాకు బోలెడంత శక్తిని ఇచ్చావ్.. ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను..' అంటూ తన భార్యతో కలిసి దిగిన ఫొటోని, అలాగే తన పెళ్లి నాటి మరో ఫొటోని అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. అల్లు అర్జున్ చేసిన ఈ పోస్ట్‌ను తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేస్తూ.. అల్లు స్నేహారెడ్డి ఓ లవ్ సింబల్‌ని పోస్ట్ చేశారు. ఈ ఫొటోలనే మళ్లీ పోస్ట్ చేస్తూ.. 'హ్యాపీ యానివర్సరీ' అంటూ ఫ్యాన్స్, నెటిజన్లు ఈ క్యూట్ కపుల్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

రామ్‌చరణ్ సరసన జాన్వీ అధికారికంగా పోస్టర్ విడుదల

WELCOME ONBOARD
RC 16
BUCHI BABU SANA

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి పాన్ ఇండియా చిత్రం ఆర్‌సి16 కోసం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చి బాబు సానా తో జతకట్టబోతోన్న విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై అత్యంత భారీ బడ్జెట్, భారీ స్థాయిలో వెంకట సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన నటించే హీరోయిన్ విషయంలో గత కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఫైనల్‌గా ఈ సినిమాలో హీరోయిన్‌ని మేకర్స్ ఫిక్స్ చేశారు. అతిలోకసుందరి, దివంగత నటి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా ఫిక్సయింది. ఈ విషయాన్ని మేకర్స్ జాన్వీ కపూర్ పుట్టినరోజును పురస్కరించుకుని అధికారికంగా తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో జాన్వీ నిండైన చీర కట్టులో దర్శనమిస్తున్నారు. ఈ అధికారిక ప్రకటనతో.. ఆర్‌సి16 హీరోయిన్ విషయంలో మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. అద్భుతమైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్న ఈ చిత్రానికి ఉత్తరాంధ్ర స్లాంగ్‌లో డైలాగ్‌లను అనర్గళంగా చెప్పగల నటీనటుల అన్వేషణను ఇటీవల యూనిట్ జరిపింది. ప్రముఖ తారాగణం నటించనున్న ఈ సినిమా కోసం బుచ్చిబాబు యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.

కృతి సనన్ బాగా తగ్గించేసింది

హిందీలో ఎన్నో కమర్షియల్ చిత్రాల్లో నటించిన 'కృతి సనన్' టాలీవుడ్ లో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంది. మహేష్ బాబు '1 – నేనొక్కడినే' సినిమాతో పాటు, ప్రభాస్ 'ఆదిపురుష్' సినిమాలో కూడా కృతి సనన్ నటించి మెప్పించింది.ఐతే, తెలుగులో స్టార్ హీరోలతో సినిమాలు చేసినా కృతి సనన్ కి అనుకున్నంత ఫేమ్ దక్కలేదు. దీంతో, మళ్ళీ బాలీవుడ్ కే ఎగిరిపోయింది కృతి సనన్. కానీ, అక్కడ కూడా కృతి సనన్ కి ప్రస్తుతం డిమాండ్ లేకుండా పోయింది. అందుకే, తనను మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మార్చేసిన తెలుగు ఇండస్ట్రీ పై కృతి సనన్ మళ్లీ ఫోకస్ పెట్టింది.సౌత్ స్టార్ హీరోల దృష్టి ఆటోమేటిక్ గా తన పై పడటానికి కృతి సనన్ ఇక్కడ ఓ మేనేజర్ ను కూడా పెట్టుకుంది. నిత్యం స్టార్ హీరోలతో టచ్ లోకి కూడా వెళ్తుంది అట. నిజానికి ప్యాన్ ఇండియా ఫిల్మ్ గేమ్ చేంజర్ సినిమాలో మొదట రామ్ చరణ్ తో జోడిగా కృతి సనన్ పేరే వినిపించింది. మేకర్స్ కూడా ఆమెను అప్రోచ్ అయ్యారు. మొత్తానికి గేమ్ చేంజర్ సినిమాలో కథానాయికగా తాను ఎన్నుకోబడ్డా డేట్స్ ఖాళీ లేక, ఉన్నవి సద్దుబాటు చెయ్యలేక ఆ సినిమా నుంచి కృతి సనన్ తప్పుకుంది. మొత్తమ్మీద హిందీలో తనకు డిమాండ్ తగ్గుతున్న నేపథ్యంలో కృతి సనన్ సౌత్ పై మమకారం చూపించే ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం అమ్మడు తెలుగు కూడా నేర్చుకునే పనిలో ఉందట. పైగా రెమ్యునరేషన్ ను కూడా తగ్గించుకోబోతుంది. ఇప్పటివరకు హిందీలో మూడు నుంచి నాలుగు కోట్లు తీసుకుంటున్న కృతి సనన్, సౌత్ సినిమాల కోసం 2 కోట్లు మాత్రమే డిమాండ్ చేస్తుందట

Hidden truth that will take the nation by a storm
BASTAR
THAT WAS KEPT HIDDEN
THE KERALA STORY

కేరళ స్టోరీ హౌజ్ నుంచి బస్తర్ మూవీ

గతేడాది 'ది కేరళ స్టోరీ' చిత్రంతో సంచలన విజయం అందుకుంది ముంబై ముద్దుగుమ్మ ఆదా శర్మ. ఇక ఈ సినిమా ప్రశంసలతో పాటు విమర్శలు కూడా అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం ఆదాశర్మ మళ్లీ కేరళ స్టోరీ చిత్ర యూనిట్‌తో చేతులు కలిపిన విషయం తెలిసిందే. ఆదాశర్మ తాజాగా నటిస్తున్న చిత్రం 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'. ఈ సినిమాకు కేరళ స్టోరీ దర్శకుడు సుదీప్తో సేన్ దర్శకత్వం వహిస్తుండగా.. విపుల్ అమృత్‌లాల్ షా, ఆషిన్ ఎ షా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం మార్చి 15న విడుదల కానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో జరిగిన మావోయిస్టుల అమానుషాల నేపథ్యంలో ఈ సినిమా రూపొందిస్తున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో మావోయిస్టులను పట్టుకునే ఐపీఎస్ అధికారి నీరజా మాధవన్ పాత్రలో ఆదా శర్మ కనిపించనుంది. ఐసిస్, బోకోహరామ్‌ల తర్వాత ప్రపంచంలోనే అత్యంత క్రూరమైన తీవ్రవాదులు మావోయిస్టులే', పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధాల్లో కన్నా.. మావోయిస్టుల కారణంగానే చనిపోయిన సైనికులే ఎక్కువ.. అంటూ ట్రైలర్‌లో వచ్చిన డైలాగ్స్ ఇంట్రెస్టింగ్‌గా సాగాయి.

శర్వానంద్ కొత్త మూవీ లాంచ్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ముందుగా ప్రకటించినట్టుగానే నయా అప్‌డేట్‌ను షేర్ చేసింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. లాంఛింగ్ స్టిల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శర్వాకు జోడీగా కృతి శెట్టి నటిస్తోంది. శర్వానంద్ మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్ 35 చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీకి మనమే టైటిల్ ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఇక ఈ పోస్టర్‌లో శర్వానంద్ పక్కనే చిన్న బాబు కనిపిస్తున్నారు. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. కథానుగుణంగా లండన్, హైదరాబాద్‌లో సినిమాను షూట్ చేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com